COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

**తేది : 08 నవంబర్, 2021.**

**అనంతపురం విద్యార్థులపై లాఠీచార్జి చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి**
**: సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి డిమాండ్**

ఎయిడెడ్ కాలేజీలను కొనసాగించాలని ఆందోళన చేస్తున్న అనంతపురం ఎస్ఎస్బిఎన్ కళాశాల విద్యార్థులపై అమానుషంగా లాఠీఛార్జి చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఖండిస్తోంది. ఒకవైపు ఎయిడెడ్ కాలేజీలను కొనసాగిస్తామని చెబుతూ మరోవైపు దాని కోసం పోరాడుతున్న విద్యార్థుల తలలు పగలగొట్టడం ప్రభుత్వ ద్వంద్వ నీతికి నిదర్శనం. లాఠీచార్జిలో పలువురికి గాయాలవ్వగా ఒక విద్యార్థిని తీవ్రంగా గాయపడింది. లాఠీచార్జికి బాధ్యులైన పోలీసు అధికారులపై చర్య తీసుకోవాలి. అరెస్టు చేయబడిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

ఎయిడెడ్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే తీవ్రంగా ఆందోళనలు సాగుతున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు. తక్షణం ఎయిడెడ్ విద్యాలయాలను కొనసాగించేందుకు ఉత్తర్వులను ఇవ్వాలి. అవసరమైన నిధులు, టీచింగ్ స్టాఫ్‌ను ఇవ్వాలని కోరుతున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి